
# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 335 | పేజీలు: 4 | వెల: రూ.4/- | శనివారం 12 జులై 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## ఉప్పొంగిన గోదావరి, ప్రాణహిత.. పరవళ్లు తొక్కుతున్న కృష్ణానది



హైదరాబాద్, జులై 11 (నమస్తే ఉదయం) మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రాణహిత, గోదావరి నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లోని గోదావరి పరీవాహక ప్రాంతాల్లో చేపలు పట్టేందుకు మత్స్యకారులెవరూ వెళ్లకూడదని అధికారులు హెచ్చరించారు. హైదరాబాద్-భూపాలపట్నం జాతీయ రహదారి(ఎన్‌హెచ్-163)పై ఉన్న వాజేడు మండలం టేకులగూడెం వంతెన మూసివేస్తున్నట్టు ములుగు ఎస్పీ శబరీశ్ తెలిపారు.



## తెలంగాణకు అమెరికా మద్దతు కావాలి

### సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, జులై 11 (నమస్తే ఉదయం)

తెలంగాణ - అమెరికా బంధాన్ని బలోపేతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. హైదరాబాద్ లోని అమెరికా కాన్సులేట్ జనరల్ కార్యాలయంలో జరిగిన అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు. అమెరికా స్వాతంత్ర్యం ప్రపంచ దృష్టికోణాన్ని పూర్తిగా మార్చిందని ప్రశంసించారు. అమెరికా ప్రపంచం ముందు అనేక సానుకూల అంశాలను ఆవిష్కరించిందని తెలిపారు. హైదరాబాద్ లోని అమెరికా కాన్సులేట్ జనరల్ కార్యాలయంలో జరిగిన అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ- అమెరికా బంధాన్ని బలోపేతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. అమెరికా స్వాతంత్ర్యం ప్రపంచ దృష్టికోణాన్ని పూర్తిగా మార్చిందని ప్రశంసించారు. అమెరికా ప్రపంచం ముందు అనేక సానుకూల అంశాలను ఆవిష్కరించిందని తెలిపారు. ఈ మేరకు స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.

'అమెరికా సంయుక్త రాష్ట్రాలకు స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ప్రపంచం పూర్తిగా మారిపోయింది. అమెరికా ప్రపంచం ముందు అనేక సానుకూల అంశాలను ఆవిష్కరించింది. ముఖ్యంగా ప్రజాస్వామ్యానికి మార్గదర్శిగా, నిరంతరం ఆవిష్కరణలను అందించడమనే రెండు అంశాల్లో అమెరికా ప్రపంచ దృక్కోణాన్ని మార్చింది. ఓటమిని ఎప్పుడూ అంగీకరించని స్ఫూర్తి అమెరికాది. ఎల్లప్పుడూ బలమైన దేశంగా, అనేక అంశాల్లో ఒక సానుకూల మార్గంలో పరిష్కారాలను చూపగలిగింది" అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. "తెలంగాణ స్ఫూర్తి కూడా అమెరికా స్ఫూర్తికి ఎంతో సారూప్యత ఉంది. స్నేహాన్ని కోరుకోవడం, బంధాన్ని మరింత పటిష్టపరుచుకోవడం తెలంగాణ ప్రత్యేకత. 2008లో ముఖ్యమంత్రి

..మిగతా 2లో

## యూనివర్సిటీల్లో పెత్తనానికి కేంద్రం యత్నం



### దళితులు, ఆదివాసీలను అణగదొక్కేవారికి పదవులు

### రోహిత వేములను అడ్డుకున్న వారికి అందలం

### బెదిరింపులకు పాల్పడ్డ రామచంద్రరావుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి

### ఢిల్లీలో డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, జులై 11 (నమస్తే ఉదయం)

హెచ్‌సీయూ పీహెచ్‌డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన రామచందర్ రావును తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఎలా నియమిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుపై డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం నాడు దిల్లీలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులను భాజపా ప్రభుత్వం హరిస్తోందన్నారు. ఆయనకు ఆ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం పునరాలోచన చేయాలన్నారు. రోహిత్ వేముల మరణానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా పదవులు ఇస్తున్న బీజేపీ.. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరుపుతోందన్నారు. త్వరలోనే తెలంగాణలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకువస్తామని.. న్యాయశాఖ దీనిపై

..మిగతా 2లో

## ఈ నెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ!

### తుంగతుర్తిలో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### రాష్ట్రవ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డుల పంపిణీ

### 94,72,422కు చేరనున్న రేషన్ కార్డుల సంఖ్య

హైదరాబాద్, జులై 11 (నమస్తే ఉదయం) తెలంగాణ రాష్ట్రంలో నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ ప్రారంభం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 14న తుంగతుర్తిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా కొత్త రేషన్ కార్డుల జారీ నిలిచిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డుల జారీ కోసం దరఖాస్తులను స్వీకరించింది. ఇదివరకే కొంతమందికి రేషన్ కార్డులను ప్రభుత్వం అందజేసింది. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది. దీని ద్వారా దాదాపు 11.30 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది. గత ఆరు నెలల కాలంలో ప్రభుత్వం 41 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసింది. తాజాగా పంపిణీ చేయనున్న వాటితో కలిపి రాష్ట్రంలో రేషన్ కార్డుల సంఖ్య 94,72,422కు చేరుకుంటుంది. వీటి ద్వారా మొత్తం 3.14 కోట్ల మందికి ప్రయోజనం కలగనుంది.




## మరోమారు కాళేశ్వరం కమిషన్ ముందుకు హరీష్ రావు



### పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తప్పులతడక

### కేబినెట్ నిర్ణయాలు.. అసెంబ్లీ ఆమోదించిన వివరాలు ఆందచేత

### విమర్శలు గుప్పించిన మాజీ మంత్రి

హైదరాబాద్, జులై 11 (నమస్తే ఉదయం)

కాళేశ్వరం కమిషన్ చీఫ్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ ముందు విచారణకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు శుక్రవారం హాజరయ్యారు. బీఆర్‌కే భవన్‌లో మరోసారి పీసీ ఘోష్ కమిషన్‌ను హరీష్‌రావు కలిశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మరింత అదనపు సమాచారాన్ని ఇచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై ఆరుసార్లు కేబినెట్ ఆమోదం పొందిందని గుర్తుచేశారు మాజీ మంత్రి హరీష్‌రావు. అసెంబ్లీలో కూడా మూడుసార్లు ఆమో దించారని మాజీ మంత్రి

..మిగతా 2లో



## ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా ఆమోదం

### పార్టీకి రాజీనామాను ఆమోదిస్తూ నడ్డా ఆదేశాలు

హైదరాబాద్, జులై 11 (నమస్తే ఉదయం)

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను భాజపా అధిష్ఠానం ఆమోదించింది. జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశాల మేరకు రాజాసింగ్ రాజీనామాను ఆమోదించామని, ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ ప్రకటన విడుదల చేశారు. భాజపా రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక విషయంలో అలిగిన రాజాసింగ్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ అందజేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి

..మిగతా 2లో

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో నీకేం సంబంధం

### నీవెందుకు రంగులు పూసుకుంటున్నావు

### కవిత ప్రకటనలపై పీసీసీ చీఫ్ ఎద్దేవా



హైదరాబాద్, జులై 11 (నమస్తే ఉదయం)

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని టీ-పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఈ నిర్ణయం వెనక ఖర్గే, రాహుల్‌గాంధీ ఆశయం ఉందని చెప్పారు. సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మరోసారి నిరూపితమైందని చెప్పారు. బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేస్తోందని వివరించారు. అయితే బీసీ రిజర్వేషన్లకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవితకు ఏం సంబంధం అని ప్రశ్నించారు. మేం చేసిన దానికి ఆమె క్రెడిట్ తీసుకోవడమేంటని, కవితను చూసి జనాలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఆమె ఉద్యమిస్తే మేం ఆర్డినెన్స్ తెచ్చామా అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పదేళ్లు ఏం వెలగబెట్టారని ఆమె బీసీ పాట పాడుతున్నారు. బీసీ

..మిగతా 2లో

## యూనివర్సిటీల్లో
# పెత్తనానికి కేంద్రం యత్నం

మొదటి పేజీ తరువాయి...

పనిచేస్తోందని చెప్పారు. రోహిత్ ఆత్మహత్యకు కారణమైన బండారు దత్తాత్రేయకు గవర్నర్ పదవి, ఏబీవీపీ నాయకుడు సుశీల్ కుమార్‌కు ఢిల్లీ యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్, రామచందర్ రావుకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఇచ్చారన్నారు. 2016లో యూనివర్శిటీ- యాజమాన్యం రోహిత్ వేములపై చర్యలు తీసుకునేలా యూనివర్శిటీ- వద్ద రామచందర్‌రావు ఆందోళన చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం దళితులు భయపడేలా బీజేపీ వ్యవహరిస్తోందని మండిపడ్డారు. దళితులు, ఆదివాసీలకు దేశంలో గౌరవం లేకుండా బీజేపీ ప్రవర్తిస్తోందని విమర్శించారు. దేశంలో దళితులు, ఆదివాసీలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారికి బీజేపీ పదవులు ఇస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరమన్నారు ఉపముఖ్యమంత్రి. రాజ్యాంగానికి వ్యతిరేకంగా బీజేపీ వ్యవహరిస్తోందని ఫైర్ అయ్యారు. దేశంలో వందల ఏళ్లుగా వెనుకబడిన వర్గాలు అణచివేతకు గురవుతున్నాయని తెలిపారు. దేశంలో ఉన్న ప్రతీ పౌరుడి హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని డిప్యూటీ- సీఎం స్పష్టం చేశారు. అలాగే రోహిత్ వేముల చనిపోతే కనీసం ఆ కుటు-ంబాన్ని కేసీఆర్ పరామర్శించలేదని వ్యాఖ్యలు చేశారు. ఏ రోజు కూడా యూనివర్శిటీల సంక్షేమాన్ని పట్టించుకోలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తోందని తెలంగాణ ఉ



పముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. యూనివర్సిటీలపై పెత్తనాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఏబీవీపీ, ఏఎస్ఏ మధ్య ఘర్షణ జరిగినప్పుడు భాజపా నేత రామచందర్‌రావు హెచ్‌సీయూకి వెళ్లి అధికారులపై ఒత్తిడి తెచ్చారు. రోహిత్ వేములతో పాటు మరో నలుగురు విద్యార్థులను యూనివర్సిటీ- నుంచి సస్పెండ్ చేయడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో అతను ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పట్లో ఈఘటన దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దళిత, ఆదివాసీలను భాజపా చిన్నచూపు చూస్తోంది. కేంద్ర ప్రభుత్వం చర్యలను మేధావులు వ్యతిరేకించాలని భట్టి విక్రమార్క అన్నారు. 2017లో హైదరాబాద్ యూనివర్సిటీలో జరిగిన రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని కుదిపేసిందని గుర్తు చేస్తూ.. ఆ ఘటన వెనుక ఉన్న అసలు బాధ్యులను దేశ ప్రజలముందు నిలబడే చర్యనే అతి పెద్ద ప్రశ్నగా ఆయన అభివర్ణించారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 2017 లో రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని షేక్ చేసింది. సూసైడ్ లేఖలో రోహిత్ వేముల రాసిన అంశాలను పరిశీలిస్తే, ఎన్నో విషయాలు తెలుస్తాయి. ఆత్మగౌరవం కోసం చేస్తున్న పోరాటాలను అడ్డుకున్న ఏబీవీపీ సుశీల్ కుమార్కు డిల్లీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టు ఇచ్చారు. ఇది దేశంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలు గమనించాలని భట్టి ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ విద్యార్థులపై రామచందర్ రావు ఒత్తిడి తెచ్చారని.. వీసీపై ఒత్తిడి తెచ్చిన వ్యక్తిని బీజేపీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడమంటే, దళితులను ఇబ్బంది పెట్టిన వారికి బహుమతి ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. అలాగే రోహిత్ వేముల కేసు పునర్విచారణకు కోర్టును ఆశ్రయించామని, త్వరలోనే తెలంగాణలో 'రోహిత్ వేముల చట్టం' తీసుకురావాలని సంకల్పించినట్లు- అయన వ్యాఖ్యానించారు.



# ఆపరేషన్ సింధూర్‌పై విదేశీ మీడియా దుష్ప్రచారం

### భారత్‌పై పాక్ దాడికి ఒక్క ఆధారమైనా చూపగలరా

### లక్ష్యాలను ఛేదించడంలో భారత్ అసమాన ప్రతిభ

### ఐఐటీ మద్రాస్ 62వ స్నాతకోత్సవంలో అజిత్ ధోవల్

చెన్నై, జులై 11 (నమస్తే ఉదయం)

ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ చేసిన దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందని విదేశీ మీడియా చేస్తున్న ప్రచారాలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పాక్ దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందనే విషయాన్ని రుజువు చేయడానికి ఏ ఒక్క ఆధారాన్ని అయినా చూపాలని సవాలు విసిరారు. చెన్నైలోని ఐఐటీ మద్రాస్ 62వ స్నాతకోత్సవంలో డోభాల్ మాట్లాడుతూ, పాకిస్థాన్ లోపలకు వెళ్లి విజయవంతంగా 9 ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం దాడులు జరిపిందని, ఒక్క టార్గెట్ కూడా మిస్ కాలేదని చెప్పారు. ఉగ్రవాదులు ఎక్కడున్నారనే కచ్చితమైన సమాచారంతో ఈ దాడులు జరిపామని చెప్పారు. భారతదేశ ఇంటెలిజెన్స్, కార్యాచరణ కచ్చితత్వాన్ని ఈ మిషన్ చాటిచెప్పిందని అన్నారు. కేవలం 32 నిమిషాల్లో ఈ ఆపరేషన్ పూర్తి చేసినట్టు- చెప్పారు. భారతదేశ వ్యూహాత్మక ఆపరేషన్ విశ్వసనీయతను ప్రశ్నించే వారు భారత్ వైపు నష్టం జరిగిందని చెప్పే ఒక్క ఫోటోనైనా చూపించాలని సవాలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం పాక్‌లోని ఉగ్రస్థావరాలను ఎలా ధ్వంసం చేసిందనే విషయాలను వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో స్వదేశీ రక్షణ సాంకేతికతను వినియోగించి దాయాదికి ముచ్చెమటలు పట్టించామని అన్నారు. సోషల్ మీడియాలో విదేశీ వార్తాసంస్థలు ఆపరేషన్ సిందూర్‌పై ప్రచారం చేస్తున్న తప్పుడు కథనాలను డోభాల్ కొట్టిపడేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ అది చేసింది.. ఇది చేసిందంటూ విదేశీ మీడియా అసత్య కథనాలు ప్రసారం చేసిందని మండిపడ్డారు. ఆ దేశంలో ఉగ్రస్థావరాలు ఎక్కడెక్కడ ఉన్నాయనే అత్యంత కచ్చితమైన సమాచారంతోనే భారత సైన్యం దాడులు నిర్వహించిందన్నారు. పాకిస్థాన్‌లోని 13 వైమానిక స్థావరాలు ధ్వంసమైన ఫొటోలు మాత్రమే బయటకు వచ్చాయి కానీ.. భారత్‌కు నష్టం జరిగినట్లు ఒక్క ఫొటో కూడా లేదని వ్యాఖ్యానించారు. భారత్‌కు చెందిన ఆయుధ స్థావరాలపై దేశ సైన్యం చిన్నగీత కూడా పడనివ్వలేదని అన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను, యుద్ధ పరిస్థితులను ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా రక్షణ రంగానికి అవసరమైన సాధన సంపత్తిని దేశీయంగానే రూపొందిస్తోందని డోభాల్ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానాల ద్వారా ప్రయోగించిన బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్ భూభాగాల లోపలి వరకూ వెళ్లి ఆ దేశానికి చెందిన పలు వైమానిక స్థావరాలను దెబ్బతీశాయ న్నారు. పాకిస్థాన్ సైన్యం దిల్లీ లక్ష్యంగా ప్రయోగించిన ఫతాహ్-11 బాలిస్టిక్ క్షిపణులను భారత బలగాలు... గగనతల రక్షణ వ్యవస్థ ఎస్-400తో మధ్యలోనే సమర్థమంతంగా పేల్చివేశాయని తెలిపారు.



# తెలంగాణకు అమెరికా మద్దతు కావాలి

మొదటి పేజీ తరువాయి...

వైఎస్ రాజశేఖర రెడ్డి నేతృత్వంలోని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో యూఎస్ కాన్సులేట్ జనరల్ కార్యాలయం ఏర్పాటైంది. భారతదేశంతో దౌత్యపరమైన సంబంధాలను మెరుగుపరుచుకోవడంలో అమెరికా ఎంతో నిబద్ధతను ప్రదర్శించింది. అమెరికాతో తెలుగు ప్రజలకు ఉన్న స్నేహపూర్వకమైన బంధం ఎంతో బలమైంది. అమెరికాలో తెలుగు భాష వేగంగా అభివృద్ధి చెందుతోంది" అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

"హైదరాబాద్ కాన్సూల్ జనరల్ శ్రీమతి జెన్నిఫర్ లార్సన్ గారు రెండు సంస్కృతుల మధ్య, ప్రజల మధ్య వాణిజ్యపరమైన సంబంధాలను పటిష్టపరచడంలో... ఇరు దేశాల మధ్య బలమైన వారధిగా నిలుస్తున్నారు. ఐటీ, ఫార్మా, డిఫెన్స్, మాన్యుఫాక్చరింగ్, ఏరోస్పేస్ వంటి రంగాలకు చెందిన దాదాపు 200 అమెరికా కంపెనీలు హైదరాబాద్ కేంద్రంగా ప్రస్తుతం పనిచేస్తున్నాయి. ఎంతో మంది విద్యార్థులు తమ కలలను నెరవేర్చుకోవడానికి ఇక్కడి నుంచి అమెరికా వెళుతున్నారు. అమెరికా - తెలంగాణల మధ్య వాణిజ్య సంబంధాలు మరింత మెరుగుపరచడానికి మేం ప్రయత్నిస్తున్నాం. తెలంగాణను 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా... 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి తెలంగాణ రైజింగ్ దార్శనికతకు కట్టుబడి మా ప్రభుత్వం పనిచేస్తోంది. ఇందుకు మాకు అమెరికన్ల మద్దతు కావాలి" అని సీఎం రేవంత్ అన్నారు. "జాతీయ స్థాయిలో పరస్పర విశ్వాసం, విలువల ఆధారంగా అమెరికా - భారత్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగుతోంది. వ్యాపార, వాణిజ్య రంగాలు, పెట్టుబడులు, ప్రజాస్వామ్యాన్ని విస్తృతం చేయడం, ప్రపంచ శాంతిని నెలకొల్పడం వంటి లక్ష్యాలతో స్నేహపూర్వక బలమైన సంబంధాలు కలిగి ఉండాలని ఇరు దేశాలు కోరుకుంటున్నాయి. ముఖ్యంగా సైనిక విన్యాసాలు, అంతరిక్ష పరిశోధనలో సహకారం..సాంకేతిక రంగంలో పెట్టుబడులకు సంబంధించిన వాణిజ్యంలో ఇరు దేశాలు రికార్డు నెలకొల్పాయి. హైదరాబాద్‌లో మరింత పురోభివృద్ధి సాధించాలని, అమెరికాలోని అత్యుత్తమైన వాటిని తెలంగాణకు తీసుకొస్తారని నేను ఆశిస్తున్నా. ఈ వేడుకలకు థీమ్‌గా నిర్దేశించినట్టుగా చెప్పాలంటే.. ఒక్కటిగా ఉంటే.. మరింత పటిష్టంగా.. ఎదగగలమని నేను విశ్వసిస్తున్నా" అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## కర్ణాటక తరహాలో మా ప్రభుత్వంలో
# పవర్ షేరింగ్ లేదు: భట్టి విక్రమార్క

హైదరాబాద్, జులై 11 (నమస్తే ఉదయం)

కర్ణాటక తరహాలో తమ ప్రభుత్వంలో పవర్ షేరింగ్ అంటూ ఏమీ లేదని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అందరం కలిసి టీం వర్క్ చేస్తున్నామని చెప్పారు. దిల్లీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు.

"భారత రాష్ట్ర సమితి నేతల మాటలు మితిమీరి పోయాయి. మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదు.. జనాల్లోకి వెళ్లడం లేదు. రూ. రెండు లక్షలు దాటిన వారికి రుణమాఫీ చేయొద్దన్నది మా ప్రభుత్వ విధాన నిర్ణయం. రేషన్‌కార్డు ఆధారంగానే రుణమాఫీ చేశాం. సన్నం బియ్యం సక్సెస్ అయ్యింది. గతంలా పక్కదారి పట్టడం లేదు. ఉచిత బస్సుకు మహిళల నుంచి మంచి స్పందన ఉంది. మరో 3వేల బస్సులు కొనుగోలు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాం.

ఫోర్త్ సిటీ పనులు జరుగుతున్నాయి. మూసీ సుందరీకరణ ఈ ప్రభుత్వ హయాంలోనే పూర్తవుతుంది. గాంధీ ఘాట్ వరకు సుందరీకరణ జరిగి తీరుతుంది. దీనికి సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి. రీజినల్ రింగ్ రోడ్డు కూడా వస్తుంది. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ వచ్చే అవకాశం లేదు. సిగాచీ ప్రమాదంపై విచారణకు ఆదేశించాం. ఇటీవల జరిగిన రాష్ట్ర కాంగ్రెస్ పీఏసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కేసీ వేణుగోపాల్ ప్రభుత్వ తీరుపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు" అని భట్టి విక్రమార్క తెలిపారు.



## మరోమారు
# కాళేశ్వరం కమిషన్ ముందుకు హరీష్ రావు

మొదటి పేజీ తరువాయి...

హరీష్‌రావు తెలిపారు. ఈ వివరాలన్నీ డాక్యుమెంట్లతో సహా కమిషన్‌కు ఇచ్చానని చెప్పుకొచ్చారు. మిగిలిన వివరాలు రేవంత్ ప్రభుత్వం దగ్గరే ఉన్నాయని వివరించారు. కమిషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సమాచారం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినవన్నీ అసత్యాలేనని ఆరోపించారు. 50 ఏళ్లుగా కాంగ్రెస్‌వి అబద్ధాలు, మోసాలేనని విమర్శించారు. కృష్ణా జలాల్లో 299 టీ-ఎంసీల కేటాయింపు కాంగ్రెస్ పాపమేనని మండిపడ్డారు. సెక్షన్ 3 కింద నీళ్లు పంపిణీ చేయాలని అప్పుడే అడిగారని హరీశ్‌రావు గుర్తుచేశారు. ప్రజా భవన్‌లో కాళేశ్వరంపై ఇచ్చింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు...కవర్ పాయింట్ ప్రజెంటేషన్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానం, అహంకారం బయటపెట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లు చేసిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకోవడానికి కవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని దెప్పిపొడిచారు. 299 టీ-ఎంసీల పేరుతో శాశత్వ ఒప్పందమని సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ఆనాడే 299 టీ-ఎంసీలకి ఉమ్మడి రాష్ట్రంలో ఒప్పందం చేశారని గుర్తుచేశారు. శాశ్వత ఒప్పందం కేసీఆర్ చేసి ఉంటే...సెక్షన్ 3 కోసం పోరాటం ఎందుకు చేస్తారని నిలదీశారు.సెక్షన్-3 విషయంలో ఉమా భారతి, గడ్కరీనీ కలిశారని చెప్పుకొచ్చారు మాజీ మంత్రి హరీష్‌రావు. కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేసి సెక్షన్-3ని కేసీఆర్ సాధించారని మాజీ మంత్రి హరీష్‌రావు ఉద్ఘాటించారు. బోర్డు తాత్కాలిక నీటి వినియోగం కోసం ఒప్పందం చేస్తుందని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి సైతం 299 టీఎంసీలకు సంతకాలు చేశారని మరి మీరు ఎలా చేశారని ప్రశ్నించారు. కృష్ణా నదిలో తెలంగాణ వాటాను రేవంత్ ప్రభుత్వం సాధించాలని కోరారు. రేవంత్ రెడ్డి అజ్ఞానంతో మాట్లాడారని.. తాను చాలా బాధతో చెబుతున్నానని అన్నారు. కృష్ణానదిని దోచుకో అని రేవంత్ రెడ్డి చంద్రబాబుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానాన్ని తాను బయటపెట్టిన తర్వాత ఆయన మాట మార్చారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఎలాగూ తెలియదు... ఉత్తమ్ కుమార్ రెడ్డికి కూడా తెలీదు అంటే బాధేస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు చెప్పినట్లు- కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందా అని ప్రశ్నించారు. 573 టీ-ఎంసీలు చాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పడం అజ్ఞానమని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు. 00 ఏళ్ల కింద కాకతీయులు, నిజాం కాలంలో కట్టిన ప్రాజెక్టలని రేవంత్‌రెడ్డి ఖాతాలో వేసుకున్నారు. దేశానికి స్వాతంత్రం రాకముందు కట్టిన ప్రాజెక్టలను కూడా ఆయన ఖాతాలో వేసుకున్నారు. కాంగ్రెస్ 6లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తే...బీఆర్‌ఎస్ పాలనలో 48 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. తుమ్మడిహెట్టి నుంచి బ్యారేజ్ మార్పుపై సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రప్రభుత్వాన్ని తప్పుబడుతున్నారు. కేంద్రం ఎందుకు అనుమతి ఇచ్చిందో ప్రశ్నించండి. 160 టీ-ఎంసీలకు కేంద్రం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అనుమతి తేలేదు?. అసెంబ్లీలో చర్చకు మేము సిద్ధం. మా మైక్ కట్ చేయకుండా, అసెంబ్లీ నుంచి పారిపోవద్దు. రేవంత్ 20 నెలల పాలనలో ఇప్పుడు ఒక్క చెరువు, చెక్ డ్యామ్ అయినా కట్టించారా.?. కేసీఆర్ ప్రభుత్వం ఏం చేయనిది నీళ్లు ఎలా వచ్చాయి.. పంటలు ఎలా పండాయి. కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లను వాడటం లేదు... 6శాతం నీళ్లను తక్కువగా వాడారని హరీష్‌రావు విమర్శించారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో
# నీకేం సంబంధం

మొదటి పేజీ తరువాయి...

రిజర్వేషన్లు రాహుల్ అజెండా, రేవంత్ నిబద్ధత అని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారుకవితకు రాజకీయంగా ఎక్కడా చోటు లేకపోవడంతో డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీలకు కాంగ్రెస్ మేలు చేస్తే కవిత ఎందుకు రంగులు పులుముకుంటుందని ప్రశ్నించారు. కవితకు, భవితకు సంబంధం లేదని అన్నారు. రాహుల్ గాంధీ ఆదేశం మేరకు రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తున్నారని చెప్పారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం బీసీలను వంచించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లు తగ్గించిన ఘనత కేసీఆర్ దని అన్నార. కేసీఆర్ కూతురైన కవిత పండుగ చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీ నేతలు ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన హామీని నిలబెట్టు-కుందని చెప్పారు. బీసీల విషయంలో చిత్తశుద్ధితో ముందుకు వెళ్తున్నట్టు- చెప్పారు.

## ఎమ్మెల్యే రాజాసింగ్
# రాజీనామా ఆమోదం

మొదటి పేజీ తరువాయి...

నామినేషన్ వేసేందుకు తనను అనుమతించలేదని, అందుకే రాజీనామా చేసినట్టు పేర్కొన్నారు.తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బీజేపీకి రాజీనామాను తాజాగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆమోదించారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి సంబంధించిన విషయంలో నొచ్చుకున్న ఆయన పార్టీకి రాజీనామా చేశారు. ఆ సమయంలో రాజాసింగ్ తన రాజీనామా లేఖను రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి అందజేశారు. లేఖను స్పీకర్ కు పంపించాలని కూడా సూచించారు. తెలంగాణ బీజేపీలో చాలా లోపాలు ఉన్నాయని.. కొంతమంది పార్టీలో ఎదగకుండా చేస్తున్నారని ఆయన ఆ సమయంలో వ్యాఖ్యానించారు. అలాగే కొందరు పార్టీ ప్రగతికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తనకు మద్దతు ప్రకటించిన ముగ్గురు కౌన్సిల్ మెంబర్స్‌ను బెదిరించారని ఆయన అప్పట్లో ఆరోపించారు. తనను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేట్ చేయనివ్వలేదని.. ప్రెసిడెంట్ ను ఎవరిని చేయాలో ముందే నిర్ణయించుకున్నప్పుడు ఎన్నికలు ఎందుకు..? అని తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు.

# విద్యుత్తు లేని ప్రాంతాలు

## రాజేంద్రనగర్, గగన్ పహాడ్, కాటేదాన్,శివరాం పల్లి, కిస్మత్పూర్, హిమాయత్ సాగర్, నార్సింగి, ఇబ్రహీంబాగ్‌లలో

రాజేంద్రనగర్/బండ్లగూడ/నార్సింగి, జూలై11() రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరల నిమిత్తం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు. రాజేంద్రనగర్ (ఉప్పరపల్లి) సబ్ స్టేషన్ పరిధిలో గల ప్రాంతాలైన కుంట ఈమాత్ నగర్, సులేమాన్ నగర్, పహడి, వాది ఈ శ్యాంమస్ కాలనీ, జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యుత్ ఫీడర్ పరిధిలో వ్యవసాయ విశ్వవిద్యాలయం, గాంధీనగర్, ఔటర్ రింగ్ రోడ్, రాజేంద్రనగర్ పరితర ప్రాంతాలు, వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన రాజేంద్రనగర్ బుద్వేల్ టీచర్స్ కాలనీ పరిసర ప్రాంతాలు, పహడి విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన కుంట ఈమాద్ నగర్, సులేమాన్ నగర్, పహడి, వాది ఈ శ్యాం స్ సులేమాన్ నగర్ సి, వాగ్దేవి సులేమాన్ నగర్, జలాల్ బాబా నగర్, చింతల్ మెట్ ఎంఎం పహడి, ఖాయం నగర్, పరిసర ప్రాంతాలు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12:30 వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉ ంటుందని ఆయన పేర్కొన్నారు

**శివరాంపల్లి లో...**

శివరాంపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో వివిధ మరమత్తుల నిమిత్తం సరఫరాలో శనివారం అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు ఎన్ పీ ఏ కాలనీ, వీకర్ సెక్షన్ కాలనీ, ప్రభుత్వ పాఠశాల ప్రాంతం, హసన్ నగర్ విద్యుత్ పీటర్ పరిధిలో హసన్ నగర్, శివరాంపల్లి, ఎన్టీఆర్ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో బాబా నగర్, హసన్ నగర్, పహడి, ఎన్టీఆర్ నగర్, అక్బర్ హిల్స్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**గగన్ పహాడ్ లో...**

గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం వివిధ మరమ్మత్రా నిమిత్తం మీనాక్షి విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన మీనాక్షి పారిశ్రామిక వాడ, శాతం రాయి గ్రామం లలో మధ్యాహ్నం రెండున్నర నుండి మూడు గంటల వరకు, శివాజీ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన శివాజీ నగర్ పారిశ్రామిక వాడ లలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు. సెక్షన్ పరిధిలో అత్యవసర విద్యుత్తు సమస్యలు వచ్చినప్పుడు 87124 70104 నంబర్కు ఫోన్ చేయాలని ఆయన కోరారు.

**కాటేదాన్ లో...**

కాటేదాన్ విద్యుత్తు సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 10 గంటల నుండి పదిన్నర వరకు దుర్గా నగర్, దుర్గా హిల్స్, టీఎన్జీవోస్ కాలనీ, అయ్యప్ప స్వామి టెంపుల్, మైలార్దేవ్ పల్లి కల్లు కాంపౌండ్, శాంతినగర్, గణేష్ నగర్, స్వప్న టాకీస్ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు.

**కిస్మత్పూర్ లో..**

కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం సాయంత్రం నాలుగున్నర నుండి ఐదు గంటల వరకు రాక్ చర్చ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన శ్రీ సాయి కాలనీ, ప్రభుత్వ పాఠశాల, రాఘవేంద్ర కాలనీ, ఫైన్ ఆర్ట్స్ కాలనీ, ఎన్నారై టౌన్షిప్, రాధా రియాలిటీ, వివేకానంద కాలనీ, యాదాద్రి కాలనీ, ఓం నగర్ కాలనీ, ఎస్ ఎం ఎంక్లేవ్ 1,2, మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు డిఫెన్స్ విద్యుత్ ఫిగర్ పరిధిలో గల ప్రాంతాలైన ఆర్బి నిర్మాణ్, ట్రంపు విల్లా, సాయిబాబా కాలనీ, డిఫెన్స్ కాలనీ, రామ్ కె విల్లా, ఖాదర్ ఎన్ఆర్ఐ, జన్నారం విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి 2:30 వరకు బ్యాంక్ కాలనీ, గాయత్రి నగర్, యాదవ మిత్ర కాలనీ, భారతి నగర్, సాయిబాబా నగర్, ప్రశాంత్ నగర్ కాలనీ, బృందావన్ కాలనీ, విజయనగర్ కాలనీ, ఓల్డ్ గ్రామపంచాయతీ పరిసర



ప్రాంతాలు, విద్యాపీఠం విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సరస్వతీ విద్యాపీఠం, భవాని కాలనీ, సిరి ఎంక్లేవ్, శ్రీనివాసన్ ఎంక్లేవ్, ధాత్రి లేఅవుట్, ఆనంద నగర్, కృష్ణానగర్ శివాజీ యూత్ బిల్డింగ్, బండ్లగూడ జాగీర్, పోచమ్మ ఆలయం, వికాస్ నగర్, మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు డాన్ బోస్కో విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన మీ చల్ కాలనీ, వినాయక నగర్, డి డి కాలనీ, కాళీ మందిర్, ఎన్ ఎఫ్ సి కాలనీ, ఆదర్శనగర్, ఎక్సైజ్ అకాడమీ, అభ్యుదయ నగర్, అరుణోదయ నగర్, సంధ్యా నగర్, జి ఆర్ నగర్, మాచన్పల్లి ఎంక్లేవ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ తెలిపారు.

**ఇబ్రహీం బాగ్ సెక్షన్ లో**

ఇబ్రహీం బాగ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సంతోష్ కుమార్ తెలిపారు. ఈ సెక్షన్ పరిధిలోని ప్రాంతాలైన

గోల్డెన్ టెంపుల్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుండి 9:30 వరకు పంచవటికాలని, లాంకో విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 10 గంటలనుండి 10:30 వరకు అల్కాపూర్ రోడ్ నెంబర్ 3 నుండి 13 వరకు, నార్సింగి విద్యుత్ పీటర్ పరిధిలో ఉ దయం 10 గంటలనుండి 10:30 వరకు సాయి గౌతమి కాలనీ, సాయి చంద్ర కాలనీ, స్పేస్ ప్రైమ్, గ్రీన్ స్పేస్ సిగ్నేచర్, సచివాలయ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉ దయం 10:00 నుండి 10:30 వరకు అల్కాపూర్ రోడ్ నెంబర్ 2 ఏ, బి, సి, డి, సెకరెటరీ కాలనీ, ఆదిత్య ఫోర్ట్ విల్లాస్, గోల్డెన్ టెంపుల్ ఫీడర్ పరిధిలో ఉదయం పదిగంటల నుండి 10:30 వరకు త్రివేణి స్కూల్, ధ్రువ బార్, వాటర్ ట్యాంక్, విపి టైలర్, గోల్డెన్ టెంపుల్, తిరుమల రోడ్ నెంబర్ 4, శ్రీరామ్ కాలనీ, లక్ష్మీ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు లక్ష్మీ నగర్, సత్యమ్మ గార్డెన్, మర్రిచెట్టు సర్కిల్ , తుల్జీరాం విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు గో గ్రీన్ కాలనీ, తుల్జారాం టెంపుల్ బ్యాక్ సైడ్, అల్కాపూర్ రోడ్ నెంబర్ 23, 24, 25 ,26, 27, 28 29, 30 ,16 సెక్టార్ నాలుగు, శివాజీ నగర్ విద్యుత్ ఫిల్టర్ పరిధిలో ఉ దయం 11 గంటల నుండి 11:30 వరకు శివాజీ నగర్ నాగేశ్వరరావు వెంచర్ సుందర్ గార్డెన్, ఆంధ్ర బ్యాంకు పక్కన, మణికొండ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు విద్యుత్ సరఫరాల అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సంతోష్ తెలిపారు. మణికొండ గార్డెన్, సుందర్ గార్డెన్, ఆంధ్ర బ్యాంక్ ప్రాంతం పోచమ్మ కాలనీ, 9 బార్ రెస్టారెంట్, జన చైతన్య విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు హనుమాన్ నగర్, నాగేశ్వరరావు వెంచర్, తిరుపతమ్మ ట్రాన్స్ఫార్మర్, శ్రీ హోమ్స్, బి ఆర్ సి విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు బిఆర్సి, సాయి చంద్ర కాలనీ వినాయక నగర్ ఫేస్ 1, పుప్పాలగూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు ఉప్పల్ గూడ, మారుతి నగర్, దుర్గా నగర్, రాఘవేంద్ర కాలనీ, రవీంద్ర కాలనీ, గోల్డెన్ ఓరియన్, మానస అపార్ట్మెంట్, ఎల్ఐసి కాలనీ, ఫ్రెండ్స్ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు బృందావన్ కాలనీ, హుడా కాలనీ, ఫ్రెండ్స్ కాలనీ, తులిప్ గార్డెన్, నీవు అల్కాపూర్ విద్యుత్ పీటర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి 2:30 వరకు అల్కాపూర్ రోడ్ నెంబర్ 13 నుండి 22, 25, వరకు, పీజీ కాలేజీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3:30 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు అల్కాపూర్ రోడ్ నెంబర్ 1, 2, సెక్టార్ టు ఏ బి సి, ఆదిత్య ఫోర్ట్ విలాస్, శివాలయం, తిరుమల హిల్స్, డాలర్ హిల్స్, హిడ్రా ఎంక్లేవ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సంతోష్ కుమార్ తెలిపారు

**నార్సింగి లో...**

నార్సింగి విద్యుత్ ఫీడర్ పరిధిలో కొత్త సర్వీసులను విడుదల చేయటానికి, నిర్వాణ కోసం, చెట్ల కొమ్మలను తొలగించటానికి నార్సింగి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల శ్రీనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు గండిపేట్, శ్రీనగర్, గ్రే హోమ్స్, వీరభద్ర విద్యుత్ పీటర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వీరభద్ర టెంపుల్, గ్రే హోమ్స్, ఈ ఐపీఎల్, కృష్ణ గోశాల విద్యుత్ పరిధిలో శనివారం ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు అల్లు స్టూడియో, సెవెన్ హిల్స్, కృష్ణ గోసేవ, వెస్టన్ మెడోస్, మార్కెట్ యార్డ్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పీజీ కాలేజ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడున్నర నుండి సాయంత్రం 4 గంటల వరకు ఫెయిర్ ఫీల్డ్ కాలనీ, ఇవిపీ కాలనీ, పయనీర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, బాలాజీ విద్యుత్ పీటర్ పరిధిలో 10 గంటల నుండిమధ్యాహ్నం ఒంటిగంట వరకు మంచిరేవుల, మారుతి విల్లాస్, గ్రీన్ ల్యాండ్, జై హిందూ కాలనీ, ఇబ్రహీం భాగ్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల ప్రాంతాలైన అలిజాపూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కుతిబ్ సాయి కాలనీ, అలిజాపూర్, పారడై, పాషా కాలనీ కోహినూర్ కాలనీ వైయస్సార్ కాలనీ , వాసవి విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు వైయస్సార్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, భాష కాలనీ, అలిజాపూర్ ఇవివి కాలనీ ఫెయిర్ ఫీల్డ్ కాలనీ సిబిఐటి విద్యుత్ స్పీకర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు గండిపేట గ్రామం, ఒక పేట్ విద్యుత్ పీటర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కోకాపేట్ గ్రామం, ల్యాండ్ జ అపార్ట్మెంట్, జశ్విత లగ్జరీ అపార్ట్మెంట్, కోకాపేట్ 60 యార్డ్స్, 80 యార్డ్స్, రాజీవ్ గృహకల్ప, గ్రీన్ బ్లెస్సింగ్స అపార్ట్మెంట్, ఈడన్ గార్డెన్, పౌలోమి అరుస్తూ, అలుర నార్త్ స్టార్ విల్లాస్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మణికంఠ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయా సెక్షన్ల అసిస్టెంట్ ఇంజనీర్లు కోరారు.

**హిమాయత్ సాగర్ లో...**

హిమాయత్ సాగర్ సెక్షన్ పరిధిలో శనివారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు హైదర్ షాకోట్ విద్యుత్ లీడర్ పరిధిలో గల ప్రాంతాలైన వెంకటేశ్వర కాలనీ, డైమండ్ వ్యాలీ, ప్రశస్తునగర్, రాధా రియాలిటీ ఫేస్ -2, పావని హార్మోని విల్లాస్, బచ్చన్ స్కూల్, పద్మశ్రీ హిల్స్ ప్రధాన రహదారి, ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు హిమాయత్ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో బిపి పెట్రోల్ బంక్, ఐఏఎస్ అన్వర్ హౌస్, ఆర్కే వెంచర్, పెద్ద రామయ్య కాలనీ, అజిత్ నగర్ విద్యుత్ లీడర్ పరిధిలో మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు రామ్ చరణ్ ఫామ్ హౌస్, హెర్బల్ గార్డెన్, జీవీకే ఫామ్ హౌస్, ఆనంద నిలయం, మధ్యాహ్నం మూడు గంటల నుండి మూడున్నర వరకు స్నేహిత హిల్స్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల ప్రాంతాలైన స్నేహిత హిల్స్ ఫేస హ1,2, ఇండియన్ పబ్లిక్ స్కూల్, రాయల్ ఓక్ ఫర్నిచర్, సాయంత్రం నాలుగు గంటల నుండి 4:30 వరకు కేకే నగర్ పీడర్ పరిధిలో సాయి బాలాజీ నగర్, ఫీల్ గుడ్ హెమ్స్, కేకే-2,4, విగ్నేశ్వర కాలనీ, బృందావన్ కాలనీ, గ్రీన్ ఫామ్ కాలనీ, కర్వేల్ హోమ్స్, గంధంగూడ గ్రామం, శ్రీనివాస కాలనీ, తిరుమల హిల్స్ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాన్ని వేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయాన్ని గమనించాలని ఆయన కోరారు.



మధురా నగర్‌లో డ్రైనేజీ పైప్ లైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

## మైలార్దేవుపల్లి డివిజన్‌లో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పర్యటన

బుద్వేల్, జూలై 11(నమస్తే ఉదయం): మైలార్ దేవుపల్లి డివిజన్ పరిధిలో శు క్రవారం స్థానిక కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. శాంతినగర్ అయ్యప్ప స్వామీ దేవాలయం పరిసరాలలో వేస్తున్న సీసీ రోడ్డు పనులను, మధుబన్ కాలనీ మధురానగర్ లో నిర్మిస్తున్న డ్రైనేజీ పైపులైన్ పనులను అధికారులతో కలసి ఆయన పరిశీలించారు. అనంతరం లక్ష్మీగూడ వాంబే కాలనీలో వేసిన కొన్నాళ్లకే భూగర్భ డ్రైనేజీ పైపులైన్ పనులు పాడయి రోడ్లపైన మురుగు నీరు పారుతుండటం చూసి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఇబ్బందులు పడకుం డ చూడాలన్నారు. సమస్య చిన్నదిగా ఉన్నప్పుడే గుర్తించి పరిష్కరించాలి అన్నారు. బోనాల ఉత్సవాలు ఉన్న నేపథ్యంలో రోడ్లు, డ్రైనేజీ పైపులైన్ వ్యవస్థ సక్రమంగా ఉ ండేటట్లు చూడాలన్నారు. ఎక్కడ రోడ్లపైన మురుగునీరు పాతకుండ చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ నర్సిహ్మామూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్. జలమండలి మేనేజర్ ప్రసాద్, రాంకీ కి చెందిన రాకేశ్. శేఖర్ తో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించడం సంతోషకరం

**వ్యవసాయ విశ్వవిద్యాలయం బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు భిక్షపతి**



బుద్వేల్, జూలై 11(నమస్తే ఉదయం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లు బీసీలకు చట్టసభలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించడం సంతోషకరమని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బిక్షపతి అన్నారు. బీసీ రిజర్వేషన్లకు క్యాబినెట్ సమావేశంలో 42 శాతం ఆమోదం తెలపడం సంతోషకరమన్నారు. బీసీ ఉద్యోగులుగా తాము హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. ఈ ఆమోదం ఆర్డినెన్స్ జారీ చేసి బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడం వెనుక బీసీ నాయకులు జాజుల శ్రీనివాస్ గౌడ్ , రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, ఇతర బీసీ నాయకుల పోరాటం ఉందన్నారు. ఈ విజయం బీసీల పోరాట ఫలంగానే జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు పీసీసీ అధ్యక్షులు బి మహేష్ కుమార్ గౌడ్ కు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. హర్షం వ్యక్తం చేసినవారిలో ప్రధాన కార్యదర్శి ఎం దశరథ్, వైస్ ప్రెసిడెంట్ ఏం రమేష్, ఉపాధ్యక్షులు ఎం మురళి, కవిత , సంతోష్, కృష్ణ, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు .



వేముల వెంకటేష్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న వడ్డెర సంఘం నాయకులు

## వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

బుద్వేల్, జూలై 11 (నమస్తే ఉదయం): విద్యా ఉద్యోగ రాజకీయపరంగా వెనుకబడిన వడ్డెరలనుఎస్టీ జాబితాలో చేర్చాలని వడ్డెర సంఘం నాయకులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు దివంగత వేముల వెంకటేష్ సంతాప సభ శుక్రవారం ఉప్పర్ పల్లి లోని వడ్డెర విద్యార్థి వసతి గృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వేముల వెంకటేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలనిరాష్ట్రవ్యాప్త పర్యటన చేస్తామన్నారు. జాతీయవడ్డెర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేముల వెంకటేష్ సంతాప సభలో 33 జిల్లాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో ఏడుకొండలు, పీట్ల శ్రీధర్, వేముల రామకృష్ణ, మొగిలి, వల్లెపు శివ, పిట్ల గోపాల్, లక్ష్మీకాంతయ్య, లోకనాథం, మారయ్య, వల్లెపు గణేష్ ,పల్లెకు, రమేష్, భవాని విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు



## జూలై 31వ తేదీకి బదులుగా ఆగస్టు 2వ తేదీన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వ విద్యాలయం 55 వ స్నాతకోత్సవం

**రిజిస్ట్రార్ డాక్టర్ జీ ఈ సీ హెచ్ విద్యాసాగర్**

బుద్వేల్, జూలై 11 (నమస్తే ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వ విద్యాలయం 55 వ స్నాతకోత్సవాన్ని జూలై 31 వ తేదీ బదులు గా ఆగస్టు 2 వ తేదీ( శనివారం) నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ జీ ఈ సీ హెచ్ విద్యాసాగర్ ఒక ప్రకటన లో తెలిపారు. రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియం లో ఈ స్నాతకోత్సవం జరగనుందని అయన వివరించారు.స్నాతకోత్సవానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల కు సూచనలు, అడ్మిట్ కార్డు,డ్రెస్ కోడ్ తదితర వివరాలు త్వరలో విశ్వ విద్యాలయ వెబ్ సైట్ www.pjtau.edu.inలో అందుబాటులో ఉంచనున్నట్లు విద్యాసాగర్ పేర్కొన్నారు.

# ఒడిస్సా నుంచి పూణేకు తరలిస్తున్న 108 కిలోల గంజాయి స్వాధీనం

రాజేంద్రనగర్, జూలై 11( నమస్తే ఉదయం) ఒరిస్సా నుంచి పూణే కు రెండు కార్లలో 108 కిలో ల గంజాయిని తరలిస్తున్న ఆరుగురిని రాజేంద్రనగర్ ఎస్ఓటీ పోలీసులు శుక్రవారం హిమాయత్సాగర్ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద అరెస్ట్ చేశారు. వారిలో ఒక మహిళ కూడా ఉంది. వీరి నుంచి రెండు కిలోల చొప్పున 54 ప్యాకెట్లలో ఉన్న 108 కిలోల గంజాయిని, రెండు కార్లను, ఆరు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఒరిస్సా కు చెందిన పవన్దీప్ అనే వ్యక్తి నుంచి కిలోకు రూ. 2500ల చొప్పున కొనుగోలు చేసి పూణేలో కిలో కు 22500 ల చొప్పున విక్రయిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రాజేంద్రనగర్ డీసీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ చింతమనేని శ్రీనివాస్ వివరాలను వెల్లడించారు. పూణే రూరల్ ప్రాంతానికి చెందిన ప్రశాంత్ గణేశ్ పసల్కర్ అలియాస్ నానా (29) పుణే కు చెందిన లతా గణేశ్ జాదవ్ అలియాస్ లత (40), కారు డ్రైవర్ గా ఉన్న సచిన్ దిలిప్ రనవారే (37), రోహన్ పాండురంగ్ పవార్, పుణే లో సెం ట్రింగ్ లేబర్ గా పనిచేసే రాహుల్ బాబురావు దార్వే (28). లేబర్ గా పనిచేసే గౌరవ్ నటేకర్ (26) లు కలసి పూణే నుంచి ఎంహెచ్12 జేఎస్ 0090 స్విఫ్ట్ కారుతో పాటు, ఎంహెచ్ 12 యు డబ్ల్యు 6242 ఇగ్నిస్ కార్లలో ఒడిస్సా వెళ్లారు. అక్కడ గంజాయి సరఫరా చేసే పవన్ దీప్ అలియాస్ జీవన్ దగ్గర రూ. 2500లకు కిలో




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్..

గంజాయి చొప్పున 108 కిలోల గంజాయి ని కొనుగోలు చేసి దానిని రెండు కిలోల ప్యాకెట్ల చొప్పున పూణేకు తీసుకువెళ్లడానికి బయలు దేరారు. వారు హిమాయత్సగర్ వద్దకు గురువారం సాయంత్రం రాగానే విశ్వసనీయ సమాచారం మేరకు రాజేంద్రనగర్ ఎస్ఓటీ పోలీసులు, రాజేంద్రనగర్ పోలీసులు వాహనాల తనిఖీ కోసం చెక్పోస్ట్ ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించగా గంజాయి తరలిస్తున్న రెండు వాహనాలు పట్టుబడ్డాయి. గంజాయి సరఫరా చేస్తున్న వారంత పాత నేరస్థులేనని రాజేం ద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ వెల్లడించారు. ఏ-1 గా ఉ



పట్టుబడ్డ గంజాయి ని పరిశీలిస్తున్న పోలీస్ అధికారులు

న్న ప్రశాంత్ గణేశ్ పసల్కర్ పై నాలుగు సంవత్సరాలుగా కోదాడ పోలీస్ స్టేషన్ లో గంజాయి సరఫరా చేస్తున్న కేసులలో నిం దితుడుగా ఉ న్నారు. విలేకరుల సమావేశంలో రాజేంద్రనగర్ అడిషనల్ డీసీపీ కె.ఎస్ రావు, రాజేంద్రనగర్ ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, రాజేంద్రనగర్ ఎస్ఓటీ అడిషనల్ డీసీపీ శ్రీనివాస్ రెడ్డి, రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో, రాజేంద్రనగర్ ఎస్ఓటీ ఇన్స్పెక్టర్ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలకు ఈసారైనా ఎన్నికలు జరిగేనా!

### ఏడాదిన్నరగా అధికారులతో కొనసాగుతున్న పాలన

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ గ్రామాల్లో చిగురుస్తున్న ఆశలు

వరంగల్ జూలై 11 ( నమస్తే ఉదయం బ్యూరో): ఉమ్మడి వరంగల్ జిల్లాలో గ్రామపంచాయతీలకు కాలపరిమితి ముగిసి ఏడాదిన్నర కావస్తున్న ఎన్నికల నిర్వహించకపోవడంతో ఆశావులు నిరాశ కోల్పోతున్నారు. 2023 డిసెంబర్ మాసంలో ఎన్నికలు నిర్వహించవలసి ఉంది. ఆ సమయంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎన్నికలను నిర్వహించలేకపోయింది. అలాగే ఆరు నెలల వ్యవధిలోనే పార్లమెంటు ఎన్నికలు రావడంతో మరి కొంతకాలం జాప్యం జరిగింది. ఎన్నికలు నిర్వహించాలని ఆలోచన చేసే సమయంలో బీసీల రిజర్వేషన్ తెరపైకి వచ్చింది . దీంతో అసెంబ్లీలో చర్చించడం జరిగింది . ఇటీవల కోర్టు సెప్టెంబర్ 30 లోపు గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని తెలిపింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఈ నేపథ్యంలో ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ ఆర్డినెన్స్ జారీ చేసింది. దీంతో తప్పనిసరి ఎన్నికల నిర్వహించవలసిన సమయం ఆసన్నమైంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 17 0 2 గ్రామపంచాయతీలు ,775 ఎంపీటీసీ, 75 జెడ్పిటిసి స్థానాలు ఎన్నికలు నిర్వహించవలసి ఉంది .ఈ స్థానాల నుండి వివిధ పార్టీల నుండి పోటీ చేయుటకు అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు . బీసీ రిజర్వేషన్ తో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 700 పంచాయతీలు 325 ఎంపీటీసీ స్థానాలు బీసీలకు దక్కే అవకాశం ఉంది. దీంతో ఎమ్మెల్యేలను జిల్లా నాయకులను పోటీలో నిలబడే వ్యక్తులు ప్రసన్నం చేసుకోవడం జరుగుతుంది. గ్రామాల్లో ప్రజలతో మమేకమై తమ పలుకుబడిని పెంచుకోవడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలిపించుకోవాలని ఎమ్మెల్యేలకు సూచనప్రాయంగా తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి తమ అభ్యర్థులను గెలిపించాలని ఆలోచిస్తుంది. అలాగే బిజెపి, బారాస ప్రభుత్వ వైఫల్యాలను వివరించి గ్రామపంచాయతీలను కైవసం చేసుకోవాలని ఆలోచన చేస్తుంది. ఏది ఏమైనా ఎన్నికల కమిషన్ నుండి నోటిఫికేషన్ వచ్చే వరకు ఎదురు చూడవలసిందే...!









## కేజీబీవీ మోడల్ స్కూల్లో ఇబ్బంది లేక విద్యార్థుల ఇబ్బందులు: స్టూడెంట్స్ యూనియన్

వరంగల్ జులై 11 ( నమస్తే ఉదయం బ్యూరో):వరంగల్ జిల్లాలోని కేజీబీవీ, మోడల్ స్కూల్లో ఖాళీగా ఉన్న బోధన, బోధ నేతల సిబ్బందిని నియమించాలని ఏ బి ఎస్ ఎఫ్, బిఎస్ఎఫ్, సర్వోస్ స్టూడెంట్ యూనియన్ శుక్రవారం వరంగల్ డిఈవో కార్యాలయం ముందు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేజీబీవీ, మోడల్ స్కూల్లో సిబ్బంది లేకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే డీఈవో స్పందించి చర్యలు చేపట్టాలని వారు కోరారు.



### జిజ్ఞాస ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయిలో

## ఎంపికైన విద్యార్థులు

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 11(నమస్తే ఉదయం)గద్వాలలోని మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్ట్ (2024-25) విద్యా సంవత్సరానికి గాను కళాశాల నుండి మ్యాథమెటిక్స్ మరియు ఫిజిక్స్ సబ్జెక్ట్ లకు సంబందించిన జిజ్ఞాస ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయిలో ఎంపికై కమీషనరేట్ ఆఫ్ కాలేజీ యేట్ , హైద్రాబాద్ తో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారి ప్రాజెక్ట్ ను వివరించారు. ఇందుకు గాను సీసీఈ, హైద్రాబాద్ వారు సర్టిఫికెట్సను ఇవ్వడం జరిగింది. అట్టి సర్టిఫికెట్సను శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ కలందర్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేసి, మ్యాథమిటెక్స్ మరియు ఫిజిక్స్ డిపార్ట్మెంట్స్ సూపర్వైజర్ డాక్టర్. కె. సత్యన్న , ఎ.రాధిక లను అభినందించి ,భవిష్యత్తులో మరిన్ని ప్రాజెక్ట్ లు రూపొందించి కళాశాలకు మంచి పేరు తీసుకరావలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్యమ్మ, డాక్టర్. వెంకటశ్వరమ్మ, ఎ. సురేందర్ రెడ్డి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు .

## ఫోరేనిక్స్ ఫథాలజీ వైద్యులు కీలకపాత్ర

### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

### ఫోరెన్సిక్ అండ్ టాక్సికాలజీ వైద్యుల రాష్ట్ర స్థాయి సదస్సులో పాల్గొన్న ఎంపీ




వరంగల్ జూలై 11 (నమస్తే ఉదయం బ్యూరో): వరంగల్ నగరంలోని కాకతీయ మెడికల్ కాలేజీలో ఫోరెన్సిక్ అండ్ టాక్సికాలజీ వైద్యుల రాష్ట్రస్థాయి రెండు రోజుల సదస్సుకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ మెడికల్ విభాగంలో ఫోరెన్సిక్, పాథాలజీ వైద్యులు కీలక పాత్ర పోషిస్తారని ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. నేర విచారణలో ఫోరెన్సిక్ ఆధారాల ప్రధానమని తెలిపారు. వైద్యపరమైన ఆధారాలను విశ్లేషించడంతో పాటు న్యాయ ప్రక్రియలో ఫోరెన్సిక్ వైద్యులు సహాయం చేస్తారని పేర్కొన్నారు. అనుమానాస్పద మరణాలు, హత్యలు, ప్రమాదాలు, ఆత్మహత్యల వంటి సందర్భాల్లో ఫోరెన్సిక్ వైద్యులు పాత్ర గొప్పదని అన్నారు. ఫోరెన్సిక్ వైద్యుల సమస్యలను పార్లమెంట్ వేదికగా పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రతి ఏడాది ఫోరెన్సిక్ స్టేట్ కాన్ఫరెన్స్ నిర్వహించాలని తద్వారా ఏమైనా సమస్యలు ఉంటే త్వరగా పరిష్కరించుకోవచ్చని ఎంపీ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మల గీతాంబ, కేఎంసి ప్రిన్సిపల్ సంధ్య , ఫోరెన్సిక్ వైద్యుల రాష్ట్ర అధ్యక్షులు అభిజిత్ సుబేదా, ఉస్మానియా హెచ్ ఓ డి శ్రీధరాచారి, గాంధీ హెచ్ ఓ డి కృపా సింగ్, ఇతర ఫోరెన్సిక్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



### శానిటేషన్ కార్మికులకు

## కిట్లు అందజేసిన కార్పొరేటర్

వరంగల్ జూలై 11 (నమస్తే ఉదయం బ్యూరో):గ్రేటర్ వరంగల్ 38 డివిజన్లో శానిటేషన్ కార్మికులకు పి పి బి కిట్లను కార్పొరేటర్ బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్ అందజేశారు. శుక్రవారం ఉదయం విధులకు హాజరైన శానిటేషన్ కార్మికులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం కోసం నిరంతరం విధులు నిర్వహిస్తున్న కార్మికులు ఆరోగ్యల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ఈ నెల 20న జరుగునున్న బోనాల ఉత్సవాలకు హాజరుకాండి

బుద్వేల్, జూలై 11(నమస్తే ఉదయం): ఈ నెల 13న, 20వ తేదీలలో మైలార్దేవుపల్లి డివిజన్ లో బోనాల ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, ఆ ఉత్సవాలకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ పి.కార్తీక్ రెడ్డిలు హాజరు కావాలని కోరుతు శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు వారిని కలసి ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కలసిన వారిలో నాయకులు అక్కెం రాఘవేందర్ యాదవ్, సోమ శ్రీనివాస్ గుప్తా, ఎడ్లకాడి సూర్యం, మైసిరెడ్డి, కొంపల్లి జగదీశ్, ప్రవీణ్, జి.రాజు, భూదేవీ, కుమార్, సునీల్, సురేశ్ ముదిరాజ్, దుర్గాప్రసాద్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



బాబుల్ రెడ్డి నగర్ లో జారుగనున్న బోనాల ఉత్సవాలకు రావాలని మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి కి ఆహ్వానం అందచేస్తున్న బి ఆర్ ఎస్ నాయకులు



బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పి కార్తీక్ రెడ్డి కి ఆహ్వానం అందజేస్తున్న నాయకులు



## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసిన మహిళ కాంగ్రెస్ నాయకులు

రాజేంద్రనగర్, జూలై 11(నమస్తే ఉదయం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం అమలు చేయాలని క్యాబినెట్ లో నిర్ణయం తీసుకోవడం మహిళ కాంగ్రెస్ నాయకురాల్లో హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రధాన కార్య దాక్షి కుమారి ,ఏ సదాలక్ష్మి ఆధ్వర్యంలో సామాజిక న్యాయం. కోసం కృషి చేసిన ఎ.ఐ.సిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, సోనియ గాంధి , ఏఐసీసీ నాయకులు, రాహల్ గాంధికి మినాక్షి నటరాజన్ లకు సీఎం రేవంత్ రెడ్డి కి , టిపిసిసి అధక్షులు మహేష్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , పొన్నం ప్రభాకర్ లకు మంత్రి వర్గనికి ధాన్యావాదాలు తెలుపుతూ బీసీ మహిళ కాంగ్రెస్ నాయకుల త కలిసి సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు విశేమ్,అమృత,పాపాయమ్మ,సుజాత,. లక్ష్మి,కవిత, లవణ్యదేవి, సీమాంత. మణిమ్మ,సరిత తదితరులు పాల్గొన్నారు



గుంతలమయమైన మధుబన్ కాలనీ రహదారి

## మధుబన్ కాలనీ రోడ్డు బాగు చేయాలి

బుద్వేల్, జూలై 11(నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మధుబన్ కాలనీ నుంచి శ్రీరాంకాలనీ కి వెళ్లే రోడ్లు అధ్వాన్నంగా మారడంతో వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బం దులు పడుతున్నారు. ఈ రహదారిలో వాహనాలు నడపాలంటే రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్సు డ్రైవర్లు కూడా ఇబ్బంది పడుతున్నారు. గుంతలమయంగా మారిన రోడ్ల కారణంగా బస్సు బాడీలు పాడవుతున్నాయని వాపోతున్నారు. ఈ ప్రాంతంలో ఆర్టీసీ బస్సులలో నిత్యం రద్దీగా ఉం టుందని డ్రైవర్లు గుర్తు చేస్తున్నారు. రోడ్లు మంచిగా లేని కారణంగా తరచు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని డ్రైవర్లు వాపోతున్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులు స్పం దించి మధుబన్కాలనీ, శ్రీరాంకాలనీ రహదారులను బాగు చేయాలని కోరుతున్నారు.



బస్సుల రాకపోకలకు ఇబ్బంది

## స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించడం సంతోషకరం



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్



ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్‌కు మిఠాయిలు తినిపిస్తున్న బీసీ నేతలు

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

బుద్వేల్, జూలై 11 (నమస్తే ఉదయం: స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు నలభై రెండు శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలపడం సంతోషకరమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు . శుక్రవారం మైలార్ దేవుపల్లి లోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ కి చెందిన బీసీ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు ప్రత్యేక చొరవ తీసుకొని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం హర్షనీయమన్నారు. వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల అంశంపై బీసీల హక్కులు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు . తెలంగాణ రాష్ట్ర సాధనలో బీసీల పాత్ర అమోఘమైనదని వారి అభ్యున్నతికి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లు అమలుతీరును సమీక్షించి అవసరమైతే వాటిని మరింత పటిష్టం చేయడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన ప్రకటించారు. ముఖ్యమంత్రి గురించి మాట్లాడుతూ ఒక ఓసి బిడ్డ ముఖ్యమంత్రిగా ఉంటూ బీసీలపై ఎనలేని ప్రేమ చూపించారని ఆయన ముఖ్యమంత్రి ని కొనియాడారు . పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కూడా ఒక బీసీ పీసీసీ ప్రెసిడెంట్ గా ఉ ఒడడం బీసీ లందరికీ గర్వకారణమన్నారు. అనంతరం ఆయన ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి , కేక్ కట్ చేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కి చెందిన బీసీ నేతలు టీ ప్రేమ్ గౌడ్, సరికొండ వెంకటేష్, అడికె అర్జున్, బాస శ్రీనివాస్ లతోపాటు ధనుంజయ, ఘట్టయ్య లు పాల్గొన్నారు.

### మా నుంచి దూరమై

## నేటికి 14 సంవత్సరాలు

బుద్వేల్, జూలై 11 (నమస్తే ఉదయం) : మంచికి మారుపేరు గా నిలిచి, మమ్మల్ని ఆదర్శవంతమైన జీవితాలను జీవించడానికి తోడ్పాటునందించి , మా ప్రగతికి బాటలు వేసిన మీరు మా నుంచి దూరమై 14 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ మీరు మా జ్ఞాపకాలలో ఉంటూ మమ్మల్ని చేయి పట్టుకుని నడిపిస్తున్నట్లుగా ఉంటుంది. నాన్న మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నాము.



అప్పారెడ్డి గూడెం మల్లయ్య

**గురు పూర్ణిమ సందర్భంగా తమ రాజకీయ గురువు అయిన రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ ను సన్మానిస్తున్న రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి బండారు బాలకృష్ణ, ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి ఈ వేణుగోపాల్ లు.**

**- బుద్వేల్, నమస్తే ఉదయం**



Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733